గణిత దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలంలో చిన బంటుపల్లి ఎం పి యు పి స్కూల్ లో గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం జరుపుతూ గణితమునకు సంబంధించి ఆయన సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు కొనియాడారు అదే విధంగా గణిత ఉపాధ్యాయులు రఘునాథరాజు విద్యార్థులచే తయారు చేయించిన వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు జి. అప్పలనాయుడు తెలుగు ఉపాధ్యాయులు గోపాలం ఎస్జీటీలు బి.శ్రీదేవి కే.సూర్య కుమారి విద్యార్థులుపాల్గొన్నారు.

రూ.30 కోట్లుతో విజయనగరంలో ఆధునిక జంతువధశాల

గుణుపూరుపేటలో 5 ఎకరాల స్థలకేటాయింపు
నగర పాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-విజయనగరం:జిల్లా కేంద్రం, నగరపాలక సంస్థ విజయనగరంలో త్వరలో అత్యాధునికమైన జంతువధశాలను నిర్మించేందుకు త్వరితగతిన చర్యలు చేపడుతున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించే ఈఆధునిక జంతువధశాలకు సంభందించి ఇప్పటికే అడుగులు పడ్డాయి. ఈనిర్మాణానికి సంభందించి శివారు ప్రాంతమైన గుణుపూరుపేటలో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం ఆమోదం తెలపగా, దీనికి సంభందించిన నివేదికను సైతం ఇంజినీరింగ్ అధికారులకు పంపించినట్లుగా తెలిసింది.30 కోట్లు అంచనాతో నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం ఆధునిక జంతువధశాలను నిర్మించ చేసేందుకు ఇప్పటికే నగరపాలక కౌన్సిల్ తీర్మానం చేయగా ఆమోదం పొందింది. ముందుగా రూ.35కోట్లు అంచనా వేయగా ఆర్కిటెక్స్ నివేదిక అనంతరం కొంత తగ్గినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం పట్టణంలో ఇష్టానుసారంగా జంతువధలుసాగుతున్నాయి, మాంసం అమ్మకాలు ఎక్కువగా ఉన్న సరైన నదుపాయాలతో జంతువధశాల లేకపోవడం గుర్తించి అధికారులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయాన్ని కౌన్సిల్ పెట్టగా సభ్యుల ఆమోదం లభించింది. దీంతో నూతన జంతువధశాలను నిర్మిణం చేసేందుకు గ్రీన్ సిగ్నల్ లభించి నట్లయింది.

పిపిపి విదానంలో నిర్మాణంకు మొగ్గు

మొత్తం నిర్మాణం చేసేందుకు పూర్తి స్థాయిలో నగరపాలక సంస్థ సాదారణ నిధులు పెట్టేందుకు ఇబ్బంది పడే పరిస్థితిని గుర్తించి ఆర్కిటెక్ట్ సూచనల

మేరకు పిపిపి విదానంలో 50:50 నిష్పత్తిలో చేసేందుకు సలహా ఇవ్వడంతోపాటు ఈవిదానంను అమలు చేయాలని నగరపాలక సంస్థ ఆలోచన చేస్తోంది. దీనికి సంభందించి టెండర్లును సైతం ఖరారు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అన్నీ సక్రమంగాజరిగితేత్వరలోనేఆధునికమైనజంతువధశాల పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టసవరణ విరమించుకోవాలి

వామపక్ష ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మిక, రైతు ఉద్యోగ, గ్రామీణ ఉపాధి హామీ కూలీలపై నిరంకుశ విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, పట్టణ సిపిఐ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ , సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొట్నూరు శంకర్రావు. వి రామ్మూర్తి మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని తెచ్చిన జిరామ్ చట్టంతో రాష్ట్రాలపై పెను భారం పడనున్నదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిండా అప్పుల్లో మునిగిపోయి ఉందని ఇప్పుడు ఏ కొత్త చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను ఈ పథకానికి కేటాయించవలసి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం. దశల వారీగా పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు .2005లో యూపీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వాము పక్ష పార్టీలు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సాధిస్తే చట్టానికి తూట్లు పడడం వలసలు పెరిగిపోయి పేదలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యధావిధిగా జాతి

గ్రామీణ పథకాన్ని కొనసాగించాలని ఈ చట్టానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే ఆ జాతి ని అవమానించడమేనని అన్నారు. తక్షణమే కేంద్రప్రభుత్వంఈచట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు గొల్లపల్లి తౌడు. పాలూరి కృష్ణ రైతు సంఘం నాయకులు సింగిరెడ్డి గోపాలు. ఏఐటియుసి నాయకులు ఎంపల బాబ్జి తదితరులు పాల్గొన్నారు

జాతీయ గణిత దినోత్సవం సందర్బంగా మండల స్థాయి క్విజ్ పోటీలు

ఏ.పి మోడల్ స్కూల్‌కు ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-వేపాడ: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం వేపాడ శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిధిలోని ఆరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.గట్టి పోటీ మధ్య జరిగిన ఈ క్విజ్ పోటీలలో ఏ.పి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి మన వేపాడ మన నేస్తం" ట్రస్ట్, రాక్ స్టార్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ వేపాడ 10వ తరగతి పూర్వ విద్యార్థులు వల్లంపూడి, జై భీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు చిరంజీవి, శానాపతి వెంకటరావు,తాడి అప్పల స్వామి నాయుడు తదితర దాతలు సహకారం అందించారు. వారి సహాయంతో విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు మరియు మహనీయుల జీవిత చరిత్రల పుస్తకాలు బహుమతులుగా ప్రదానం చేశారు.అదేవిధంగా పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకంగా సర్టిఫికేట్లు, ఆదర్శనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, గ్రంథాలయ విద్యార్థుల అధ్యక్షతన జరిగింది. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రామానుజన్ గారి జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, గణితంపై ఆసక్తి పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఉద్యమించిన పిఎసిఎస్ ఉద్యోగులు

డిసిసిబి కార్యాలయం వద్ద ధర్నా
సమస్యలుపరిష్కారంకాకపోతే వెనక తగ్గేది లేదు
పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ :పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్మికులంతా డిసిసిబి బ్యాంకు వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునకువినతిపత్రంసమర్పించారు ఈసందర్భంగా పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం గత 30, 40 సంవత్సరాలుగా పిఎసిఎస్ లలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వీరికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగులందరికీ వెంటనే జీవో నెంబర్ 36 అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మధ్యాంతర భృతి వెంటనే ఇవ్వాలన్నారు. రైతుల రుణాలను ఉద్యోగుల ద్వారానే ఇవ్వాలన్నారు. విజయనగరం డిసిసిబి పరిధిలోగల 95 పీఏసీఎస్ లలో ఉన్న 300 మంది ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు అమలయ్యే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఉద్యోగులకు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతుందని కావున ప్రతి ఉద్యోగికి 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ కల్పించాలన్నారు. 2019 తరువాత సంఘాలలో చేరిన ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 29న రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. అనంతరం జనవరి 5న 26 జిల్లాల ఉద్యోగులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టనున్న వివిధ నిరసన కార్యక్రమాలలో ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్ సత్యారావు జనరల్ సెక్రెటరీ బి రాము నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ డి నారాయణరావు, ట్రెజరర్ ఏవి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ గిరిబాబు, ఆర్ వి నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ పాఠశాలలో వైభవంగా మ్యాథ్స్ దినోత్సవం

విశాలాంధ్ర-వేపాడ:మండలంలోనిబక్కునాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం జాతీయ గణితశాస్త్రదినోత్సవాన్నిఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా భారత గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన విశిష్ట సేవలను మ్యాథ్స్ ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత మోడల్స్ ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రదర్శనలను ఆసక్తితో తిలకించారు. ఈ సందర్భంగా వేపాడ మండల లైబ్రరీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం.పాఠశాలలో ప్రత్యేకంగా క్విజ్ పోటీలు, రూబిక్స్ క్యూబ్ పజిల్ పోటీలు, చెస్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి అందరిని అలరించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు మాట్లాడుతూ, లెక్కలు మన నిత్యజీవితంలో ఎంతో కీలకమని, ప్రతిరోజు లెక్కలతోనే,ప్రారంభమవుతుందని అన్నారు.గణితాన్ని కష్టమైన సబ్జెక్ట్‌గా కాకుండా ఇష్టంగా నేర్చుకుంటే సమస్య పరిష్కార నైపుణ్యాలు, లాజికల్ థింకింగ్, నిర్ణయం సామర్థ్యాలు పెరుగుతాయని విద్యార్థులకు సూచించారు.మ్యాథ్స్ దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన గణిత ఉపాధ్యాయులు సి. హెచ్. రమణమూర్తి, సురేఖ, శిరీష ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు మరియు సిబ్బంది అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే ని పరామర్శించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర -బొబ్బిలి : మాజీ ఎమ్మెల్యే, బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు మాతృమూర్తి తెంటు సత్యవతమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం బాడంగి మండలం ముగడ గ్రామం స్వగృహంలో తెంటు సత్యవతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జోనల్-కో-ఆర్డినేటర్, ఏపీ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష రంగారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన



విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్:ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులపై కుల వివక్ష లేకుండా రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ నాయీ బ్రాహ్మణ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కులం పేరుతో నాయీ బ్రాహ్మణులను పిలిచి అవమానించిన వారిపై జీఓ నెంబర్50 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ నిరసనలో జేఏసీ నాయకులు టీవీ దుర్గారావు, దిమిలి పైడిరాజు, రామేశ్వరపు అప్పారావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు సమాజంలో నిరంతరం కుల వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పక్షం, ప్రతిపక్షం నాయకులు, సినిమా ప్రముఖులు, టీవీ యాంకర్లు, అలాగే టీవీ కామెడీ కార్యక్రమాలలో నాయీ బ్రాహ్మణులను, వారి మహిళలను కులం పేరుతో, సామెతల పేరుతో అవమానపరుస్తూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు అందుకే ఆ జీఓను చట్ట పరిధిలోకి తీసుకొని ప్రత్యేక చట్టం రూపొందించి నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, మైనారిటీ ఐక్య వేదిక నాయకులు చోడి ఆదినారాయణ, పి. వెంకటరమణ, ఐ. సూరిబాబు, శ్రీను, టి. హేమంత్, పి. ఆదినారాయణ, పి. సురేష్, నారాయణ, పి. శ్రీను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో నాయీ బ్రాహ్మణులు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: క్రీస్తు ప్రబోధించిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ లో ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగాఆమెప్రసంగిస్తూక్రీస్తుఅనుసరించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడిచినట్లయితే సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏబి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ స్వరూప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు పాస్టర్లను సత్కరించారు. ఏసు ప్రేమాలయం ఆలయం పాస్టర్ ఆలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని క్రీస్తు ఆరాధికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పిల్లలు క్రీస్తు స్తుతి గీతాలు ఆలపించారు. కార్పొరేటర్ వి.వి. రాజేష్ కేక్ కట్ చేసి కృష్ణశుభాకాంక్షలు తెలియజేశారు.రెవరెండ్ నవీన్ కుమార్ దైవ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలోసూర్యనారాయణ, విక్టర్ బాబుబాబు,ఝాన్సీ సుజన్, మేరీ రత్నం, నారాయణమ్మ, రెబ్బ సునీత పాల్గొన్నారు.

సీతం లో మెగా టెస్ట్ రైడ్ మరియు లెర్నర్ లైసెన్స్ డ్రైవ్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్:స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలోధర్మన టీవీఎస్ తో కలిపి, 160 సి సి అపాచీ మోటార్‌సైకిల్ యొక్క మెగా టెస్ట్ రైడ్‌ను, మరియు లెర్నర్ లైసెన్స్ కళాశాల ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేషమైన స్పందన లభించింది, డ్రైవ్ సమయంలో దాదాపు 300 మంది విద్యార్థులు లెర్నర్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. సురక్షితమైన రైడింగ్ పద్ధతులను ప్రోత్సహించడానికి, ధర్మాన టీవీఎస్ ప్రతి అపాచీ కొనుగోలుపై విద్యార్థులకు ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది, ఈ కార్యక్రమంలో ధర్మాన టీవీఎస్ విజయనగరం బ్రాంచ్ మేనేజర్ బి. కృష్ణకుమారి, సేల్స్ సిబ్బంది చమ పాల్గొన్నారు, రిజిస్ట్రేషన్, టెస్ట్ రైడ్ ప్రక్రియ అంతటా విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.సీతం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. సతీష్‌కుమార్, కళాశాల చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సత్యనారాయణ కళాశాల తరపున నిర్వాహకులకు సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని

ఒడిస్సా రాష్ట్రంలో భగవద్గీత ప్రచారం

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్:త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులో సంక్రాంతి పండగ సందర్భంగా వచ్చే నెల 07 నుంచి 13 వరకు ఒడిస్సా రాష్ట్రంలో భగవద్గీత ప్రచారం నిర్వహించనున్నట్లు ప్రబోధా సేవా సమితి -ఇందూ జ్ఞానవేదిక విజయనగరం శాఖ అధ్యక్షుడు వి.శంకరరావు అన్నారు. విజయనగరంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మూడు నుంచి నాలుగు సార్లు ఒడిస్సా రాష్ట్రంలో ఇందూ ధర్మ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వచ్చే ఏడాది సంక్రాంతి పండగ సందర్భంగా భగవద్గీతతో వివిధ రకాల ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సారి బరంపూర్ ప్రాంతాల్లో విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళంఅ, రాయగడ్ ఖుర్దా వంటి జిల్లాలకు చెందిన పదుల సంఖ్యలో ఇందూ జ్ఞానవేదిక కమిటిలు ఈ ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ దేవాది దేవుడు శ్రీకృష్ణుడు తెలిపిన భగవద్గీత ప్రచారంలో పాల్గొని జన్మరహిత్యం పొందాలని కోరారు. వచ్చే నెల 7 నుంచి ప్రతి రోజు ఉదయం 7 నుంచి సాయంత్రం 7 వరకు వరకు ఆయా ప్రాంతాల్లో ఉంటుందని తెలిపారు..

కమ్యూనిటీ భవనంకై నాయీ బ్రాహ్మణ సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర-రాజాం:నాయీ బ్రాహ్మణ సంఘం రాజాం పట్టణ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ రాజాం పురపాలక సంఘ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ సంఘానికి ఒక శాశ్వత కమ్యూనిటీ భవనం అవసరాన్ని వివరించి, అందుకు అవసరమైన స్థలం కేటాయించాల్సిందిగా వినతి పత్రాన్ని సమర్పించారు.కమిషనర్ సంఘం విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారని సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ పరిశీలన

విశాలాంధ్ర-రాజాం:రాజాం మండల పరిధిలోని పెనుబాక గ్రామంలో సోమవారం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపిడివో వావిలపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యర్థాల సేకరణ సక్రమంగా జరుగుతున్న తీరును పరిశీలించి, పారిశుద్ధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ క్రమబద్ధంగా చేపట్టాలని, ప్రజలు కూడా సహకరించాలని డిప్యూటీ ఎంపిడివో తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి శత్రుచర్లని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతోబాధపడుతున్నారు.విశాఖపట్టణంలో వారి స్వగృహమందు ఎమ్మెల్యే బేబి నాయన కలిసి ఆరోగ్యసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బేబీనాయన తో టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి కృష్ణమోహన్ తో కలిసి వెళ్లి పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

నేరాల నియంత్రణకు గ్రామాల సహకారం కీలకం : ఎస్ఐ

విశాలాంధ్ర-గుర్ల : నేరాల నియంత్రణ చర్యల్లో భాగంగా మండలంలో పెనుబర్తి గ్రామంలోని రామాలయం వద్ద, గ్రామ పెద్దల మండల అప్పలనాయుడు సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గుర్ల ఎస్.ఐ.పి. నారాయణరావుమాట్లాడుతూ,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తాయని, అనుమానాస్పద కదలికలను గుర్తించడంలో, నేరస్తులను గుర్తించడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.అలాగే, ఇతర గ్రామాల ప్రజలు కూడా తమ గ్రామాల్లో, దేవాలయాల్లో, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ప్రజల సహకారం ఉంటే నేరాల నియంత్రణ వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని పోలీసు శాఖకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

గిరిజన విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర -వేపాడ:మండలంలోని మారిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేపాడ గ్రామానికి చెందిన కొలుపూరి ప్రసాద్, కొలుపూరి సూర్య, తండ్రిగారైన క్రీ.శే కొలుపూరి రాము జ్ఞాపకార్థం గిరిజన విద్యార్థులకు విద్యా సామగ్రిపంపిణీకార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 27 మంది విద్యార్థులకు తెలుగు మరియు ఆంగ్ల భాషల్లో రాయడం నేర్చుకునేందుకు ఉపయోగపడే విధంగా రూ.5 వేలు విలువైన కాపీ రైటింగ్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఎరైజర్లు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విద్యాపట్ల ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విరాళదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలి
సామాన్య ప్రజలు నడ్డి విరుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం
వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విజయనగరం కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్ :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విజయనగరం కలెక్టర్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సిపిఎం జిల్లా కార్యదర్శి, టి సూర్యనారాయణ సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ నాయకులు బెహరా శంకర్రావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదు. వేతనాలు పెరుగుదల పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం నగటు వేతనం 240 తగ్గించడం జరిగింది.ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉంది రాష్ట్రాల మీద భారం మోపి విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర?యిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయల సగట వేతనం కాకుండా 240 రూపాయల సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతున్నది అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందింది గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చేముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నది. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంత ృత్వ ధోరణి కనపరిచారు ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనబడుతున్నది కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉంది రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు మా దగ్గర డబ్బులు లేవని బీద అరుపులు అరుస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీ బడ్జెట్ కి పదివేల కోట్ల అవసరం ఉంటుంది మరి అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోద యోగ్యము కాదు కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగ్య స్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రను వ్యతిరేకించాలి అడగకపోతే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, బి కే ఎం యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే బీముడు, పి అప్పారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రంగరాజు, నీలకంఠేశ్వర యాదవ్, ఎన్.నాగభూషణం సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.అప్పలరాజు, బి వాసు, సుమన్ సిపిఎం నగర కార్యదర్శి ఆర్ శంకర్రావు, సిఐటియు నాయకులు జగన్మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు డి రాము, బి.గిరి, మహిళా నాయకులు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

బొబ్బిలిలో ఎస్సార్ షాపింగ్ మాల్ ప్రారంభం

మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్‌కృష్ణచే ప్రారంభం

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలో గల ప్రజలకు విజయనగరం, విశాఖపట్నం వంటి సదూర ప్రాంతాలకు వెళ్లి బట్టలు కొనుగోలు చేయడానికి ఖర్చులు సమయం ఆదా చేయడానికి పట్టణంలో ఎస్సార్ షాపింగ్ మాల్ ప్రారంభించి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలకు మంచి నాణ్యత వస్త్రాలను అందిస్తుసుమారు 200 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఎస్సార్ షాపింగ్ మాల్ యాజమాన్యాం వ్యాపార అభివ ృద్ధికి ప్రజలు సహకరించాలని వ్యాపారం మంచి అభివ ృద్ధి జరగాలని మాజీ మంత్రి రాష్ట్ర అటవీ అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజీ క ృష? రంగారావు కోరారు. బొబ్బిలిలో 14వ బ్రాంచ్ ఏర్పాటు చేయడం ఎంత సంతోషదాయకరమని అన్నారు. ఎస్సార్ షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో పది బ్రాంచ్ లు ఉన్నాయని, ప్రస్తుతం బొబ్బిలి లో ప్రారంభించిన 14వ బ్రాంచని ప్రజలు వ్యాపార అభివ ృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస కన్స్ట్రక్షన్ మేనేజింగ్ పార్ట్నర్ శంబంగి వేణు గోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, ముందుగా అటవీ అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎస్సార్ షాపింగ్ మాల్ 14వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జోనల్-%××% కో-ఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజయ్ క ృష? రంగారావు చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ సినీనటి అనసూయ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో కుటుంబ సమేతంగా అవసరమైన అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో నాణ్యతగా ఉంటాయని అన్నారు.

పిఎంఎ జివై పథకాన్ని విజయవంతం చేయండి

కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి గ్రామీణ ఆదర్శయోజన పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఈపథకం అమలుపై సంభందిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పథకంలో భాగంగా 500మంది జనాభా కలిగి, జనాభాలో కనీసం 40శాతంమంది షెడ్యూల్‌కులాల వారు నివసించే గ్రామాలను ఎంపిక చేయాలని కేంద్రం మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. ఈమేరకు జిల్లాలోని మెరకముడిదాం, వంగర, తెర్లాం, రేగిడి ఆమదాలవలస మండలాలనుంచి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈపథకానికి సాంఘిక సంక్షేమ శాఖను నోడల్ శాఖగా నియమించడం జరిగిందన్నారు. వారి సమన్వయంతో ఆయా గ్రామాలలో సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈసమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణమ్మ, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాస పాణి,జెడ్‌పి సిఇవో బి.సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన టీడీపీ అధ్యక్షుడికి అభినందనలు

విశాలాంధ్ర -రాజాం: విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున బాబును రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రాజాం టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగార్జున బాబుకు దుస్సాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండ్రు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి నాగార్జున బాబు సేవలు మరింత దోహదపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం, నూతన చైతన్యం నింపేలా జరిగిన ఈ కార్యక్రమంలో గురవాన నారాయణరావు, కిమిడి అశోక్, టంకాల కన్నం నాయుడు, మరిపి జగన్మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

లీప్ యాప్ను వినియోగించండి

విశాలాంధ్ర-భోగాపురం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ అధికారికంగా రూపొందించిన లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) యాప్ ను తల్లిదండ్రులు గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని విద్యాశాఖ అధికారి రమణమూర్తి సూచించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, హాజరు, మార్కులు, ఆరోగ్య సమాచారం తదితర ముఖ్యమైన అంశాలను తల్లిదండ్రులు సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థుల విద్యా ప్రగతిని పర్యవేక్షించేందుకు ఈ లీప్ యాప్ ఎంతో ఉపయోగకరమని విద్యాశాఖ పేర్కొంది. అందువల్ల ప్రతి తల్లిదండ్రులు ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు లకు పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో కరాటే లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల విశాఖపట్నం గాజువాక లో ఏ ఆర్ కన్వెన్షన్ లో జరిగిన 19 వ కెన్యూ రియో కరాటే ఛాంపియన్షిప్ 2025 లో బాలబాలికలు విజయం సాధించారు. ఈ సందర్భంగా సత్య కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఈ కరాటే లో ఇంకా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కోచ్ కె.సంతోష్ కుమార్, అసిస్టెంట్ కోచ్ భార్గవ్ పాల్గొన్నారు.

డాక్టర్ సెలవు.. ....

ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ కు తాళాలు

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలోని ఖండ్యం గ్రామ ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్‌కు సోమవారం తాళాలు దర్శనమిచ్చాయి. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మెడికల్ లీవ్‌లో ఉన్నట్లు ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు సెలవులో ఉంటున్నారని తెలిపే పత్రాన్ని ఆసుపత్రి తలుపులకు అంటించారు.అసలే వింటర్ సీజన్ నేపథ్యంలో జలుబు, దగ్గు, ఆయాసం, అస్తమ వంటి సమస్యలతో పాటు వ ృద్ధులు, చిన్నపిల్లలు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి వస్తుంటారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి మూసివేయడం ఏంటని ,ప్రత్యామ్నాయంగా అర్హత కలిగిన వైద్యం సిబ్బంది ని నియమించకుండా ఆసుపత్రికి తాళాలు వేయడం సరైన విధానం కాదుని ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఎంతో అవసరమని, అధికారులు స్పందించి తక్షణమే ప్రత్యామ్నాయ వైద్య సిబ్బందిని నియమించాలన్నారు.

డాక్టర్ వరలక్ష్మి స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోథ (రూరల్) : మండలంలో డా.వరలక్ష్మి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవంను దైనందిన జీవితంలో గణితం అనే అంశంతో ఘనంగా నిర్వహించారు. గణితం మన రోజువారీ జీవితంతో ఎంత దగ్గరగా ముడిపడి ఉందో విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు షాపింగ్, బ్యాంకింగ్, కాల నిర్వహణ, ప్రయాణాలు, బడ్జెట్ తయారీ, గృహ కార్యకలాపాలు వంటి అనేక అంశాల్లో గణిత వినియోగాన్ని ప్రదర్శిస్తూ నమూనాలు, చార్టులు, ప్రదర్శనలు రూపొందించారు. ఈ కార్యక్రమాల ద్వారా కూడికలు, తీసివేత, కొలతలు, శాతం, కాలం వంటి గణిత సూత్రాలను సులభంగా వివరించారు. విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు గణిత భావనల వాస్తవ జీవిత అన్వయాన్ని పెంపొందించింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ వారి స ృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసించారు. పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా గణితం దైనందిన జీవితంలో ఎంత అవసరమో విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-భోగాపురం : గణిత మేధావి, ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చినకొండ్రాజుపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. గౌరీ శంకర్ రావు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే అద్భుత ప్రతిభతో గణితశాస్త్రంలో అనేక సూత్రాలను కనుగొని భారతదేశానికి ప్రపంచ ఖ్యాతి తీసుకొచ్చిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు చిన్నప్పటి నుంచే గణితంపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా గణిత ప్రతిభా పరీక్ష, క్విజ్ నిర్వహించి, విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆళ్ళ వెంకటేష్, బి. పవన్ కుమార్, ఎం. నూకాలమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సన్ స్కూల్‌లో ఘనంగా గణిత దినోత్సవం

విశాలాంధ్ర -రాజాం: డిసెంబర్ 22న మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా రాజాం పట్టణంలోని ది సన్ స్కూల్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ చార్టులను తయారు చేసి ప్రదర్శించారు. అలాగే గణిత ప్రాముఖ్యత అనే అంశంపై స్కిట్‌ను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గణితానికి సంబంధించిన పాటలు పాడి, న ృత్యాలు చేయడంతో పాటు గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వై. భారతి గణిత ఉపాధ్యాయులను సాలువలతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, గణితం జీవనంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని గణిత దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

బుడా చైర్మెన్ లక్ష్మ నాయుడును పరామర్శించిన గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-బాడంగి: బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడును గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సోమవారం పరామర్శించారు. ఇటీవల లక్ష్మి నాయుడు తల్లి సత్యవతిమ్మ మ ృతి చెందింది. ఈ సందర్భంగా ఆమె బుడా చైర్మన్ కలిసి సంతాపం వ్యక్తం చేశారు. సత్యవతిమ్మ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఆమె భర్త ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబబు, బాడంగి కోపరేట్ బ్యాంకు అధ్యక్షులు ఎల్ సత్యం, బాడంగి ఎంపిటిసి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్, తెంటు మురళి తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.